# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :1 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 06 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :1 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 06 SEPTEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*


# బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని పిలుస్తున్నాం

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

- విజయవాడ వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- వరద ప్రభావాన్ని పరిశీలించేందుకు ఏరియల్ సర్వే
- రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని భరోసా
- గత ప్రభుత్వ హయాంలో బుడమేరు వద్ద ఆక్రమణలు పెరిగాయని వెల్లడి
- ప్రజల ప్రాణాలు కాపాడేందుకు చంద్రబాబు ఎంతో శ్రమించారని కితాబు





పెన్ పవర్ డెస్క్:విజయవాడ వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే అనంతరం... ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని పిలుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బుడమేరు వద్ద ఆక్రమణలు పెరిగాయని పేర్కొన్నారు. ఏపీ వరదల గురించి ప్రధాని మోదీకి వివరిస్తానని, త్వరగా కేంద్ర ప్రభుత్వ సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర కమిటీ ఇచ్చే నివేదికను పరిశీలించాక కేంద్రం ఆర్థికసాయం ప్రకటిస్తుందని శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఇటువంటి కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం తప్పకుండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విజయవాడ ప్రజలు ఐదు రోజుల పాటు వరద నీటిలోనే ఉండిపోయారని, ప్రజల ప్రాణాలు


వివరాలు 2లో..


## విజయవాడ వరద ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే

విజయవాడలో వరద బీభత్సం

ప్రధాని మోదీ సూచనలతో రాష్ట్రానికి వచ్చిన కేంద్రమంత్రి

ఏపీ మంత్రి నారా లోకేశ్ తో కలిసి హెలికాప్టర్ లో వరద ప్రాంతాల పరిశీలన

జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి వివరించిన నారా లోకేశ్

పెన్ పవర్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేడు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈ సాయంత్రం గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న శివరాజ్ సింగ్ కు కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి స్వాగతం పలికారు. అనంతరం, హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే చేశారు. నారా లోకేశ్ తో కలిసి శివరాజ్


వివరాలు 2లో..


## ఈ దుర్మార్గానికి నువ్వు కారణం కాదా జగన్?

విజయవాడపై బుడమేరు పంజా

వరద ముంపునకు గురైన లక్షలాది మంది ప్రజలు

జగన్ మొసలి కన్నీరు కార్చడానికి వచ్చాడన్న దేవినేని ఉమా

జగన్ విషం చిమ్మేందుకే వచ్చాడంటూ విమర్శలు



పెన్ పవర్ డెస్క్:టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా ఇవాళ టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్టు జగన్ రెడ్డి మొసలి కన్నీరు కార్చడానికి విజయవాడ నగరంలో పట్టుమని కొన్ని నిమిషాలు ఓదార్పు కార్యక్రమం చేశాడని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వం మీద విషం చిమ్మేందుకు కుట్రలు, కుతంత్రాలతో, నీచపు బుద్ధితో వచ్చాడని విమర్శించారు.


వివరాలు 2లో..



## కొద్ది సమయంలోనే చరిత్రలో చూడని వర్షం కురిసింది



- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో కలిసి చంద్రబాబు ప్రెస్ మీట్
- రెండ్రోజుల్లోనే 40 సెం.మీ వర్షపాతం నమోదైందని వెల్లడి
- ఎగువ నుంచి కృష్ణానదికి భారీ వరద వచ్చిందని వివరణ
- దానికితోడు బుడమేరు ఉప్పొంగిందని స్పష్టీకరణ


వివరాలు 2లో..


## మళ్లీ షురూ.. హైదరాబాద్‌లో భారీ వర్షం..



పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్‌సిటీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి మబ్బులతో ఉన్న ఆకాశం ఉన్నట్టుండి గర్జించింది. గురువారం ( సెప్టెంబర్5, 2024) సాయంత్రం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బషీర్ బాగ్, నారాయణగూడ, అబిడ్స్, కోఠి ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఎల్బీ నగర్,వనస్థలి పురం,హయత్ నగర్,నాగోల్


వివరాలు 2లో..


## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వైరల్ ఫీవర్..



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్ తో ఇబ్బందిపడుతున్నారు. జ్వరం, తీవ్రమైనదగ్గుతో బాధపడుతున్నారు. ప్రస్తుతం పవన్ డాక్టర్ల సూచనలు తీసుకుంటున్నారు. పవన్ కుటుంబ సభ్యులు కూడా వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారు. అస్వస్థతతో ఉన్నప్పటికీ బీ సెప్టెంబర్ 5న ఉదయం తన నివాసంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమ య్యారు పవన్. వరద పరిస్థితిపై


వివరాలు 2లో..


## మూడ్నాలుగు రోజులుగా చంద్రబాబును చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది



- విజయవాడలో వరదలు
- సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్న చంద్రబాబు
- చంద్రబాబు ఓపికను మెచ్చుకున్న చిన్నజీయర్ స్వామి
- ఆయనకు భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఏపీలో వరద పరిస్థితులు, ప్రభుత్వ సహాయక చర్యలపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామి స్పందించారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్న తీరును


వివరాలు 2లో..


## ప్రభుత్వం నా ఫోన్‌ను ట్యాప్ చేస్తోంది

ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఫోన్లను ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని ఆరోపణ

రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శ

తెలంగాణలో 40 శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందన్న ఎమ్మెల్యే



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ప్రభుత్వం తన ఫోన్‌ను ట్యాప్ చేస్తోందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఫోన్‌ను ప్రభుత్వం ట్యాపింగ్ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రుణమాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణలో కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. అదీ ఏకకాలంలో జరగలేదన్నారు. తన నియోజకవర్గంలో ఓడిపోయిన వారు చెక్కులు పంచుతుండటం


వివరాలు 2లో..


## మరికొన్ని రోజులు జైల్లోనే కేజ్రీవాల్...

### బెయిల్ పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వ్



ఇరువైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు

ఈ నెల 10న తీర్పును వెలువరిస్తానని వెల్లడి

కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ సెప్టెంబర్ 11 వరకు పొడిగింపు


వివరాలు 2లో..


## వరదలపై తప్పుడు ప్రచారం చేస్తే తీవ్ర నేరంగా పరిగణిస్తాం

### ఏపీ పోలీస్ హెచ్చరిక



- విజయవాడ ముంపు ప్రాంతాల్లో ఇళ్లలో పేరుకుపోయిన బురద
- క్లీన్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది
- కులం అడిగి క్లీన్ చేయడం ఏంట్రా బాబూ అంటూ ఓ వ్యక్తి ట్వీట్
- తీవ్ర స్థాయిలో స్పందించిన పోలీస్ శాఖ


వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వరదల్లో కనిపించని కమలం నేతలు

ఏపీలో వైసీపీ నేతలు కనిపించడం లేదు. రాష్ట్రంలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. కానీ ఒక్క బీజేపీ నేత కూడా అందుబాటులో లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఎన్నికల్లో బిజెపి ప్రాతినిధ్యం పెరిగింది. 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు గెలిచారు. ఒకరికి కేంద్రమంత్రి పదవి లభించింది. మరొకరికి రాష్ట్ర క్యాబినెట్లో చోటు దక్కింది. అయితే వారంతా తమ పదవులను హోదా గానే చూస్తున్నారు. బిజెపి తరఫున సేవలందించడం లేదు. ముఖ్యంగా వరద బాధిత ప్రాంతాల్లో టిడిపి తో పాటు జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు సహాయ చర్యల్లో పాల్గొంటున్నారు. కానీ బిజెపి నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా కనిపించడం లేదు. బీజేపీ రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి బాధితుల పరామర్శకు వచ్చారు. కానీ ఒకటి రెండు రోజులకే పరిమితమయ్యారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జాడలేదు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ అమెరికాలో ఉన్నారు. దీంతో బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు పరిస్థితి ఉంది. కీలకమైన సమయాల్లో వారు ముఖం చాటేయడంతో ఒక రకమైన విమర్శ వ్యక్తమవుతోంది. బిజెపి నేతల తీరు ఇబ్బందికరంగా మారింది.విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి కూడా కనిపించడం తక్కువగా మారింది. ఒకే ఒక్క రోజు ఆయన బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులను పరామర్శించారు. తరువాత ఆయన కనిపించకుండా మానేశారు. ఢిల్లీ వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. విజయవాడ ప్రజలు కష్టాల్లో ఉంటే.. ఆ ప్రాంత ప్రతినిధిగా ఉన్న సుజనా చౌదరి వ్యవహరించిన తీరు మాత్రం విమర్శల పాలవుతోంది. నియోజకవర్గ ప్రజలు కష్టాల్లో ఉంటే పట్టించుకోకపోవడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. సుజనా చౌదరి గెలుపుతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ రూపురేఖలు మారుతాయి అని భావించారు. కానీ ఇంతటి విపత్తులో కనీసం పట్టించుకోకపోవడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.వాస్తవానికి సుజనా చౌదరి రాష్ట్ర క్యాబినెట్లో చోటు ఆశించారు. మంత్రి పదవి దక్కుతుందని భావించారు. అందుకే ఎంపీగా పోటీ చేయకుండా.. ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అయితే అనేక సమీకరణలను పరిగణలోకి తీసుకొని బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ కు క్యాబినెట్లో తీసుకున్నారు. అప్పటినుంచి నైరాశ్యంలోకి వెళ్లిపోయారు సుజనా చౌదరి. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి పదవిని ఆశించారు. కానీ చంద్రబాబు పెద్దగా ఆసక్తి చూపు లేదట. అప్పటినుంచి ఢిల్లీకే పరిమితం అయ్యారు సుజనా చౌదరి సుజనా చౌదరి.పొత్తులో భాగంగా బిజెపికి ఛాన్స్ దక్కింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సింది పోయి.. బిజెపి నిర్లక్ష్యం చేస్తుండడం విమర్శలకు కారణమవుతోంది. శాసనసభలో బిజెపి ప్రాతినిధ్యం పెరిగింది. అటు ఎంపీలు ముగ్గురు గెలిచారు. కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గాల్లో చోటు దక్కింది. ఇటువంటి సమయంలో యాక్టివ్ గా ఉండి బిజెపిని అభివృద్ధి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇలాంటి విపత్తు సమయంలో బిజెపి నేతలు యాక్టివ్ గా పనిచేసి.. కేంద్ర నిధులను సైతం రప్పిస్తే ప్రజలు గుర్తించే అవకాశాలు కూడా ఉన్నాయి. కానీ బిజెపి నేతలు అవేవీ పట్టించుకోకుండా ఎవరికి వారే అన్నట్టు ఉన్నారు.

**తెలంగాణ లోనూ...కనిపించని కమలం నేతలు**

తెలంగాణ భారతీయ జనతా పార్టీ నాయకులు అసలైన విషయాలపై స్పందించడం లేదు. ముఖ్య నేతలంతా ఎవరికి వారే అన్నట్లుగా ఉంటున్నారు. ఈ పరిమామం వల్ల అసలు బీజేపీలో ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. తాజాగా వరదల విషయంలో కేందాన్ని కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసింది. అవసరమైన హెలికాప్టర్లు, పవర్ బోట్లు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపించలేదని ప్రజల్ని గాలికి వదిలేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీటిని తెలంగాణ బీజేపీ నేతలు కూడా తిప్పికొట్టలేకపోతున్నారు. మామూలుగా అయితే ఏ రేంజ్ లో కావాలంటే ఆ రేంజ్‌లో ఎదురుదాడి చేయవచ్చు . కానీ ఎవరికి వార తమకెందుకు అనుకుంటున్నారు. అందు వల్లే ఎవరూ ముందుకు రావడం లేదు. ఖమ్మంకు ఆ స్థాయిలో వరద వస్తుందని ప్రభుత్వం ఊహించలేకపోయింది. బుడమేరు విజయవాడను ముంచింది కాబట్టి... ఆ నీరు ఖమ్మం వైపు వస్తుందని అంచనా వేయలేకపోయారు. చివరికి మున్నేరు పెద్ద ముప్పు తెచ్చి పెట్టింది. ఆరేడు అడుగుల ఎత్తున నీరు పారడం అంటే చిన్న విషయం కాదు. మామూలుగా అయితే గోదావరికి వరదలు వస్తే.. ఖమ్మం జిల్లా ఉలిక్కి పడుతుంది. ఈ సారి మాత్రం భిన్నం. అందుకే ప్రభు?తవం పెద్దగా చర్యలు తీసుకోలేకపోయింది. కేంద్రాన్ని కూడా అప్పటికప్పుడు అడిగి ఎలాంటి డిజాస్టర్ రిలీఫ్ చేపట్టలేకపోయింది. హెలికాప్టర్లు లేకపోవడం వల్ల చాలా మంది ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వం విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. తర్వాత రోజే రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనకు వెళ్లినప్పటికీ.. ప్రభుత్వం పెద్దగా ఏమ చేయలేదన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది. ఖమ్మంలో ఎలాగూ వైఫల్యం చోటు చేసుకుంది..దాని కారణాన్ని కేంద్రంపై నెట్టేస్తే బెటరనుకుని ఆ పని ప్రారంభించారు. విపత్తు వచ్చినా కేంద్రం కనీసం హెలికాప్టర్ల పంపలేదని.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపలేదని ఆరోపణలు చేయడం ప్రారంభించారు. పక్కన ఉన్న రాష్ట్రానికి 120 పవర్ బోట్లు, హెలికాప్టర్లు, ఎయిర్ ఫోర్స్ కూడా సాయానికి వెళ్లిందని తెలంగాణకు ఒక్కరు కూడా రాలేదని అది కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమేనని బీఆర్ఎస్ విమర్శించింది. అయితే ఇది బీజేపీకి సూటిగా తగిలింది. బీజేపీని ఏమీ అనలేని నిస్సహాయత వల్ల కాంగ్రెస్ ను కేటీఆర్ విమర్శించి ఉండవచ్చు కానీ.. కేంద్రం ఏమీ చేయలేదంటే అది బీజేపీ మీదకే వెళ్తుంది. తమపై వస్తున్న విమర్శలకు బీజేపీ కౌంటర్ చేయలేకపోతోంది. దీనికి కారణం సమాధానం లేకపోవడం కాదు. నేతలు పెద్దగా పట్టించుకోకపోవడమే. తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఒక్క లీడర్ కూడా బాధ్యత తీసుకోవడం లేదు. ఫలితంగా బీజేపీపై వచ్చిన విమర్శలు మరకలుగానే పడిపోతున్నాయి. ఎవరికి వారు సొంత ఎజెండా ప్రకారం స్పందించాల్సి వచ్చినప్పుడు స్పందిస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్ర బీజేపీ కూడా ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ నేతల్ని అలా వదిలేశారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ఈ దుర్మార్గానికి నువ్వు కారణం కాదా జగన్?

- మొదటి పేజీ తరువాయి

గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. బుడమేరు డైవర్షన్ కాలువ నుంచి 37,555 క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని కృష్ణా నదికి తరలించడానికి రూ.464 కోట్లతో చంద్రబాబు టెండర్లు పిలిపించారని, పనులు మొదలు పెట్టారని, దాదాపు రూ.150 కోట్ల వరకు ఖర్చు పెట్టారని దేవినేని ఉమా వెల్లడించారు. కానీ, ఐదేళ్ల వైసీపీ పాలనలో పనులు నిలుపుదల చేసి, ఇవాళ వరదలకు కారణమయ్యారు... ఈ దుర్మార్గానికి నువ్వు (జగన్) కారణం కాదా? అంటూ నిలదీశారు. చంద్రబాబు పాలనలో ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు ఖర్చు పెడితే, జగన్ పాలనలో రూ.32 వేల కోట్లు ఖర్చు పెట్టారు... బుడమేరు కాలువ పనులను ఎందుకు నిలుపుదల చేశావ్? అని ప్రశ్నించారు. ఇవాళ ఈ లక్షలాది మంది వరద బాధితులకు సమాధానం చెప్పు అని డిమాండ్ చేశారు.

ఇంత నష్టం జరిగింది నీ తప్పుడు నిర్ణయాల వల్లే కాదా? నీ అహంకార పూరిత నిర్ణయాల వల్లే కాదా? నీ మూర పు నిర్ణయాల వల్లే కాదా? నీ రివర్స్ టెండరింగ్ ల వల్లే కాదా? ప్రజలు ఏం పాపం చేశారని జరిగే పనులను ఆపేశావ్? అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు మీద కేసు పెట్టండి, దేవినేని ఉమా మీద కేసు పెట్టండి అంటూ ఆ పనులు చేసే ఏజెన్సీలపై ఒత్తిడి తీసుకువచ్చే వారని ఉమా ఆరోపించారు. "బుడమేరు ఆక్రమణల కారణంగా వరద బీభత్సం సృష్టిస్తే... మొన్న వచ్చి పైశాచిక ఆనందం పొందేందుకు బురద చల్లుతావా? మళ్లీ నిన్న వచ్చి బురద చల్లావు... సిగ్గుందా నీకు? విజయవాడ కరకట్ట గోడలు నువ్వు నిర్మాణం చేశావా? చంద్రబాబు ప్రభుత్వం నాడు 2.3 కిలోమీటర్ల మేర కరకట్ట గోడ నిర్మించింది. వందల కోట్లతో ఆ నిర్మాణం చేపట్టాం. మీ ప్రభుత్వం రాగానే ఆ పనులు ఆపేశావు... టీడీపీ నేతలు ధర్నాలు చేస్తే మళ్లీ పనులు ప్రారంభించావు. విజయవాడలో రిటైనింగ్ వాల్ నేను కట్టానని ముద్దులు పెట్టించుకుంటావా? ఆ గోడ దగ్గర తైతక్కలాడతావా? గత ప్రభుత్వాలు రిటైనింగ్ వాల్ గురించి పట్టించుకోకపోతే చంద్రబాబు శ్రీకారం చుట్టారు. కానీ నువ్వు... అంతా నేనే కట్టానంటూ సొల్లు కబుర్లు చెబుతావా?" అంటూ ఉమా నిప్పులు చెరిగారు.

ఇక, ప్రభుత్వ సహాయక చర్యల గురించి చెబుతూ... స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే జిల్లా కలెక్టరేట్ లో బస చేసి యంత్రాంగాన్ని పరుగులు తీయిస్తున్నారని ఉమా వివరించారు. జేసీబీ పైనే 22 కిలోమీటర్లు ప్రయాణం చేసి బాధితులకు ధైర్యం చెప్పారని వెల్లడించారు. పిల్లలకు పాలు దగ్గర్నుంచి, ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయం వరకు... బుడమేర ముంపు బాధితులకు సాయం చేయడానికి ముఖ్యమంత్రి సహా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు రంగంలోకి దిగారని ఉమా తెలిపారు.

# కొద్ది సమయంలోనే చరిత్రలో చూడని వర్షం కురిసింది

**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజి సామర్థ్యం పెంచేందుకు అధ్యయనం చేపడతామని వెల్లడించారు. 15 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కృష్ణా నది కరకట్టలు మరింత పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. 11.90 లక్షల క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజిని 100 ఏళ్ల కిందట డిజైన్ చేశారని, అయితే, ఇటీవల కురిసిన వర్షాలకు 11.43 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చిందని వివరించారు. కృష్ణా నదికి ఎగువన నాగార్జున సాగర్, పులిచింతల, జూరాల, శ్రీశైలం, ఆల్మట్టి వంటి ప్రాజెక్టులు కట్టారని వెల్లడించారు. ప్రస్తుతం వాతావరణంలో విపరీతమైన మార్పులు వచ్చాయని, క్లౌడ్ బరస్ట్ వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని, కొద్దిసమయంలోనే విపరీతమైన వర్షపాతం నమోదవుతోందని చంద్రబాబు పేర్కొన్నారు.

విజయవాడ ప్రాంతంలో రెండ్రోజుల్లోనే 40 సెంటీమీటర్ల వర్షం కురిసిందని తెలిపారు. దానికితోడు కృష్ణా నది పరీవాహక ప్రాంతాల్లో ఎగువన కురిసిన వర్షాలతో భారీగా వరద వచ్చిందని వెల్లడించారు. మరోవైపు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం కోసం డిజైన్ చేసిన బుడమేరులో 35 వేల క్యూసెక్కుల నీరు వచ్చిందని చంద్రబాబు తెలిపారు.

ఊహించని స్థాయిలో వర్షాలు పడడమే కాకుండా, మానవ తప్పిదం వల్ల కూడా విజయవాడ వరదలు సంభవించాయని అన్నారు. 2019లో బుడమేరు కోసం ఐదు పనులు కేటాయిస్తే వాటిని రద్దు చేశారని, మూడు గండ్లు పడితే వాటిని పూడ్చలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికే ఒక టెక్నికల్ టీమ్ వచ్చిందని, పరిశీలన చేపడుతోందని వివరించారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీ రంగంలోకి దిగుతోందని వెల్లడించారు. గండ్లు పూడ్చే పనుల్లో ఆర్మీ రేపటి నుంచే పాల్గొంటుందని తెలిపారు.

# మరికొన్ని రోజులు జైల్లోనే కేజ్రీవాల్...

**పెన్ పవర్ డెస్క్:** మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. బెయిల్ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం ఈ నెల 10న తీర్పును వెలువరించనున్నట్లు తెలిపింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్నిరోజులు జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మరోవైపు, ఆయన జ్యుడిషియల్ కస్టడీని ఢిల్లీ హైకోర్టు సెప్టెంబర్ 11 వరకు పొడిగించింది.

మద్యం పాలసీ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు.

విచారణ సందర్భంగా కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ సీబీఐ తీరును తప్పుబట్టారు. మద్యం పాలసీ కేసు నమోదయిన రెండేళ్ల తర్వాత సీఎంను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈడీ కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్ రాగానే సీబీఐ 'ఇన్స్యూరెన్స్ అరెస్ట్' చేసిందన్నారు. ఇది ఆయనను జైలు నుంచి బయటికి రాకుండా అడ్డుకునే ప్రయత్నమేనని ఆరోపించారు. అరెస్టుకు ముందు నోటీసులు ఇవ్వలేదన్నారు.దీంతో సీబీఐ తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కస్టడీలో ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేయడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి అని, ఈ నిబంధనలను ఎందుకు పాటించలేదని ధర్మాసనం ప్రశ్నించింది.

మరోవైపు, బెయిల్ పిటిషన్‌పై కేజ్రీవాల్ తీరును సీబీఐ తప్పుబట్టింది. ఆయన తన అరెస్టును సెషన్స్ కోర్టులో సవాల్ చేయకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లినట్లు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

## బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని పిలుస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో శ్రమించారని కేంద్రమంత్రి కొనియాడారు. దగ్గరుండి మరీ సహాయక చర్యలు పర్యవేక్షించారని కితాబిచ్చారు.

వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చక్కగా నిర్వర్తించారని అభినందించారు. డ్రోన్ల ద్వారా ఆహారం, తాగునీరు అందించారని... పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని ప్రశంసిం చారు.అంతకుముందు, వరద ముంపునకు గురైన ప్రాంతాలను ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు సీఎం చంద్రబాబు స్వయంగా వివరించారు. అంతేకాదు, కేంద్రమంత్రితో చంద్రబాబు, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి, మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశమై రాష్ట్రానికి వరద సాయంపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వైరల్ ఫీవర్..

- మొదటి పేజీ తరువాయి

సమీక్షిం చారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి అన్నారు. స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్ కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకున్నారు.

## మళ్లీ షురూ.. హైదరాబాద్‌లో భారీ వర్షం..

- మొదటి పేజీ తరువాయి

ప్రాంతాల్లో మోస్తరుగా వర్షం పడుతోంది. మరోవైపు సిటీ లోని బోడుప్పల్ ,పీర్జాదిగూడ, ఉప్పల్ ప్రాంతాలలో కూడా వర్షం కురుస్తోంది. దిల్ షుఖ్ నగర్,కొత్త పేట,మలక్ పేట,చంపాపేట,చాదర్ ఘాట్ ప్రాంతా ల్లో సాయంత్రం నుంచేవర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మాదాపూర్, మెహదీపట్నంలో కూడా వర్షం పడుతోంది. రానున్న రెండు గంటల్లో సిటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.. రోజు సాయంత్రం వేళ్లల్లో వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండి సూచిస్తుంది.

## ప్రభుత్వం నా ఫోన్‌ను ట్యాప్ చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

విద్దూరమన్నారు.పార్లమెంట్ పరిధిలో సీపీ ఫోన్ ట్యాప్ జరిగినప్పుడు ఎందుకు స్పందించడం లేదని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ని ప్రశ్నించారు. ఈ అంశంపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అధికారుల కోసం తాను ఓ 'బ్లాక్ బుక్'ను రెడీ చేశానని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అధికారులకు బ్లాక్ డేస్ ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు పెన్షన్లు పెంచుతామని చెప్పిన రేవంత్ రెడ్డి... అధికారంలోకి వచ్చాక మరిచిపోయారని విమర్శించారు. రైతు బంధు, రైతు బీమా, పెన్షన్ పెంపుపై తాము ప్రశ్నిస్తే కాంగ్రెస్ ఎదురు దాడి చేస్తోందని ధ్వజమెత్తారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో ప్రోటోకాల్స్ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. అధికారులు ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు పంచకపోతే హైకోర్టుకు వెళతానని హెచ్చరించారు.

## మూడ్నాలుగు రోజులుగా చంద్రబాబును చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది

- మొదటి పేజీ తరువాయి

అభినందించారు. గత మూడ్నాలుగు రోజులుగా వరద బాధితుల కోసం చంద్రబాబు చేపడుతున్న సహాయక చర్యలు, అర్ధరాత్రి వేళ కూడా ముంపు ప్రాంతాల్లో తిరిగే ఆయన ఓపిక తమకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. ఇలాంటి విపత్కర సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు యువకుల కంటే ఉత్సాహంగా పనిచేస్తున్నారని కొనియాడారు. సమయాన్ని వృథా చేయకుండా, అనేక సహాయక చర్యలు చేపడుతూ ప్రజలకు ఆపన్నహస్తం అందిస్తుండడం సంతోషదాయకమని పేర్కొన్నారు.

"ఆయన మరింత ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలు చేయగలిగే శక్తి భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటున్నాం. గతంలో విశాఖపట్నంలో హుద్ హుద్ తుపాను తీవ్ర ప్రభావం చూపినప్పుడు, ఎంత శీఘ్రగతిన పునరుద్ధరణ చేశారో, ఈసారి విజయవాడ పరిసర ప్రాంతాలను కూడా అంత వేగంగా పునరుద్ధరిస్తున్నారు" అని చిన్నజీయర్ స్వామి వివరించారు.

## వరదలపై తప్పుడు ప్రచారం చేస్తే తీవ్ర నేరంగా పరిగణిస్తాం

**పెన్ పవర్ డెస్క్:** విజయవాడలో బుడమేరు ఉప్పొంగడంతో ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి బురద పేరుకుపోయింది. ముంపునకు గురైన ప్రాంతాల్లో ఇళ్లను శుభ్రం చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. అయితే, దీనిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతోందంటూ ఏపీ పోలీస్ పేర్కొంది. విపత్తు సమయంలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే తీవ్ర నేరంగా పరిగణిస్తామని హెచ్చరించింది. కులాల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేసింది. వరద బీభత్సంతో లక్షలాది మంది ప్రజలు బాధలు పడుతున్న వేళ ఇలాంటి ప్రచారం క్షమించరానిదని పోలీస్ శాఖ పేర్కొంది. పుకార్లు పుట్టించి వ్యాప్తి చేసేవారిపైనా, క్లిష్ట సమయాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే సంఘ వ్యతిరేక శక్తులపైనా తీవ్రస్థాయిలో న్యాయపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. కాగా, సోషల్ మీడియాలో ఓ వ్యక్తి... "విజయవాడలో నీట మునిగిన కాలనీలను క్లీన్ చేయడానికి వచ్చిన వాళ్లు కులం అడిగి చేయడం ఏంట్రా బాబూ?" అంటూ ఓ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్ ను ప్రస్తావిస్తూ ఏపీ పోలీస్ శాఖ పైవిధంగా స్పందించింది.

## విజయవాడ వరద ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే

- మొదటి పేజీ తరువాయి

సింగ్ చౌహాన్ బుడమేరు క్యాచ్ మెంట్ ఏరియాలను, వరద ముంపు ప్రాంతాలైన జక్కంపూడి పాల ఫ్యాక్టరీ, కండ్రిక, సింగ్ నగర్ లను హెలికాప్టర్ నుంచి పరిశీలించారు. ఈ సందర్భంగా... వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని నారా లోకేశ్ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు వివరించారు.

# వర్షాకాలంలో మీ పాదాలను ఇలా రక్షించుకోండి..!



వర్షాకాలంలో పాదాలు ఎక్కువగా నీటిలో నానుతూ ఉంటాయి. ఈ సీజన్‌లో రోడ్లపైకి బురద వచ్చి చేరుతుంది, కాళ్లకు బురద అంటుకోవడంతో పాటు.. ప్రమాదకరమైన క్రిములు సైతం మన పాదాల మీదకు చేరుకుంటాయి. ఈ కాలంలో పాదాలను రక్షించుకోవడానికి కొన్ని జాగ్రత్తలు కచ్చితంగా పాటించాలి.అయితే ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు కేవలం ఇంట్లోని వస్తువులను ఉపయోగించి కాళ్లను శుభ్రంగా తయారుచేసుకోవచ్చు. అయితే ఆ చిట్కాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

వర్షాకాలం మొదలైందంటే చాలా రకాల ఇన్ఫెక్షన్లు మొదలవుతుంటాయి. వర్షం నీటిలో తడవడం వల్ల చర్మం వివిధ రకాలుగా ప్రభావితం అవుతుంది. ముఖ్యంగా కాళ్లు అయితే విపరీతంగా పాడవుతాయి. బయటకు వెళ్లిన క్రమంలో వర్షం నీటిలో తడిచి కాళ్లలో ఇన్ఫెక్షన్లు, మురికి వంటి సమస్యలు ఏర్పడతాయి. బురద నీటిలో తిరిగితే పాదాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అందువల్ల వర్షాకాలంలో పాదాలను తరచూ శుభ్రంగా ఉంచుకోవాలి. లేకపోతే ఇన్ఫెక్షన్ల బారిన పడి కాళ్ల పగుళ్లు, మంటలు, దురద వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గోళ్లలో మురికి పేరుకోవడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది.

గోళ్లలో మట్టి చేరడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏర్పడతాయి. అందుకే గోళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి. తరచూ పాదాలను నీటిగా శుభ్రం చేసుకోవాలి. ఈ క్రమంలో కాలి గోళ్లను కూడా పరిశుభ్రంగా కడుక్కోవాలి. లేకపోతే కుళ్లిపోయే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు తరచూ బయటకు వెళ్లి వచ్చిన అనంతరం కాళ్లను సబ్బుతో కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్ వంటి సమస్యలను నివారించవచ్చు. పాదాలను శుభ్రంగా ఉంచుకోవడానికి ఇంట్లోని చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి.

బేకింగ్ సోడా: బేకింగ్ సోడా పాదాలను శుభ్రం చేసేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. వంటింట్లో ఉండే బేకింగ్ సోడాను గోరువెచ్చని నీటిలో కలుపుకోవాలి. అనంతరం కాళ్లను ఆ నీటిలో పాదాలను 10 నిమిషాల పాటు నానబెట్టాలి. ఆ తర్వాత పాదాలను బాగా రుద్ది శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మురికి తొలగిపోయి శుభ్రంగా మారుతుంది.హిమాలయన్ పింక్ సాల్ట్: పింక్ సాల్ట్ మురికిని తొలగించేందుకు సహాయపడుతుంది. పింక్ సాల్ట్ లో కొబ్బరి నూనెను కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పాదాలకు బాగా రాసి స్క్రబ్ చేసుకోవాలి. అనంతరం నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్లు తొలగిపోతాయి.

వెనిగర్: ఒక బకెట్ తీసుకుని అందులో సగం నీరులో వెనిగర్ కలుపుకోవాలి. అనంతరం బకెట్లోని నీటిలో 15 నిమిషాల పాటు పాదాలను ఉంచాలి. అనంతరం పాదాలను టవల్ తో తుడుచుకుని ఫుట్ క్రీమ్ రాసుకోవాలి. ఇలా వారినికి 3 సార్లు చేస్తే పాదాలు శుభ్రంగా మారుతాయి.చెప్పులు ఇలా..వర్షకాలంలో వేసుకొనే చెప్పుల విషయంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఈ సీజన్లో షూస్ వేసుకోకపోవడమే మంచిది. లేదా రోడ్డుపై నడుస్తున్నప్పుడు వీటిలోకి నీరు చేరే అవకాశం ఉంది. ఈ నీటిలో పాదాలు ఎక్కువ సమయం ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. వాటికి బదులు పాదాలకు గాలి తగిలేలా ఉండే ఫుట్‌వేర్ ఎంచుకోవడం మంచిది.

క్లీన్‌గా ఉంచుకోండి..పాదాలను శుభ్రంగా ఉంచుకోకపోతే.. ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం ఉంది. వర్షకాలం బయట నుంచి రాగానే.. పాదాలను లిక్విడ్ వాష్‌తో శుభ్రం చేసుకోవాలి. లేకపోతే.. నీటితో శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత పాదాలను బాగా పొడిగా తుడుచుకొని వేళ్ల మధ్యలో యాంటీ ఫంగల్ పౌడర్ చల్లుకోవాలి. అలాగే కాలిగోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. లేదంటే వాటిలో మురికి చేరి దురదలు, ఇతర చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.స్క్రబ్ కచ్చితంగా..వర్షాకాలంలో పాదాలను రోజూ స్క్రబ్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గోరువెచ్చని నీటిలో కొద్దిగా షాంపూ వేసుకుని, దీనిలో పాదాలను పది నిమిషాల పాటు ఉంచాలి. ఆ తర్వాత ఫుట్ స్క్రబ్‌తో శుభ్రం చేసుకోవాలి. అలాగే రోజూ ప్యూమిస్ స్టోన్‌ని ఉపయోగించి పాదాలను క్లీన్ చేసుకోండి. మాయిశ్చరైజర్ రాసుకోవాలి: వర్షాకాలంలో ప్రతి రోజు పాదాలకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఆల్మండ్ ఆయిల్ లేదా ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేసుకోవడం చాలా ఉత్తమం.ఈ కాలంలో పాదాలకు పగుళ్లు వచ్చే అవకాశం ఎక్కువ కాబట్టి మృతచర్మం తొలగిపోయేలా స్క్రబ్బర్‌తో రుద్దాలి. డెడ్ స్కిన్‌ను తొలగిస్తే పాదాల పగుళ్లు తగ్గుతాయి.వేపాకులను పేస్ట్‌లా..వేపాకులను పేస్ట్‌లా చేసి ఇక స్పూన్ పసుపు కలిపి పాదాలకు ప్యాక్ వేయాలి. ఆరిన తర్వాత షాంపూతో రుద్ది కడిగితే పగుళ్ల సమస్య తగ్గిపోతుంది. వర్షాకాలంలో తరచూ షూస్ వేసుకోకూడదు. ఎందుకంటే వర్షంలో తడిసినపుడు షూస్‌లో ఉన్న తేమ పాదాలకు ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశం ఉంటుంది. రోజ్ వాటర్, గ్లిజరిన్ ఈక్వల్‌గా తీసుకొని రాత్రివేళ పాదాలకు మర్దన చేసి మార్నింగ్ గోరువెచ్చటినీళ్లలో షాంపూ కలిపి పాదాలను కడిగితే, మురికి సులువుగా తొలగిపోతుంది

యాంటీ ఫంగల్ పౌడర్: ఈ సీజన్‌లో పాదాలకు క్రీమ్ రాసుకోవడం వల్ల తేమను పెంచుతుంది. ఆపై ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. మీరు బయటకు వెళ్లే ముందు, మీ మడమల చుట్టూ, మీ కాలి మధ్య ప్రాంతంలో యాంటీ ఫంగల్ పౌడర్‌ను చల్లండి. ఇది మీ పాదాలను పొడిగా ఉంచి బ్యాక్టీరియా వృద్ధిని నివారిస్తుంది.

కాలి గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించండి. ఎందుకంటే ఈ వర్షాకాలంలో కాలి గోళ్ల మధ్య ఇసుక, ధూళి పేరుకుపోతాయి. ఇది ఫంగల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. డయాబెటిస్‌తో బాధపడుతున్న వారు పాదాలకు ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సోకితే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి.

# ఇంట్లో గణపతి పూజ ఎలా చేయాలి.. కావాల్సిన సామాగ్రి ఏంటి?

ఈ ఏడాది ( 2024) సెప్టెంబర్ 7 వ తేదీన అంటే శనివారం రోజున గణపతి పండుగ వచ్చింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండలి సభ్యులందరూ కలిసి విభిన్నమైన వినాయక విగ్రహాలను ప్రతిష్టిస్తూ అందరినీ ఆకట్టుకుంటారు. అయితే వినాయక విగ్రహాలను ప్రతిష్టించే కొన్ని పద్ధతులు కచ్చితంగా పాటించాలి.. ముఖ్యంగా వినాయక విగ్రహాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. వినాయకుడిని పూజించడం వల్ల ఎలాంటి విఘ్నాలైనా తొలగిపోతాయని చాలా మంది నమ్ముతారు. అంతేకాదు ఎవరు ఏ కార్యం చేయాలన్నా, ఏదైనా కొత్త వాటిని ప్రారంభించాలన్నా ముందుగా గణేశుని పూజతో ప్రారంభిస్తారు. శాస్త్రాల ప్రకారం, విఘ్నేశ్వరుడు అంటే విఘ్నాలు తొలగించే స్వామి మాత్రమే కాదు.. తన రూపం, స్వభావం వెనుక లోతైన అర్థం ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్ 7 వ తేదీన అంటే శనివారం రోజున గణపతి పండుగ వచ్చింది దేశవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండలి సభ్యులందరూ కలిసి విభిన్నమైన వినాయక విగ్రహాలను ప్రతిష్టిస్తూ అందరినీ ఆకట్టుకుంటారు. అయితే వినాయక విగ్రహాలను ప్రతిష్టించే కొన్ని పద్ధతులు కచ్చితంగా పాటించాలి.. ముఖ్యంగా వినాయక విగ్రహాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. అదేవిధంగా ఇంట్లో వినాయకుడిని ప్రతిష్టించే వారు ఇంట్లో పూజను ఎలా చేయాలి. గణపతిని ఎలా ఆరాధించాలనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...



సాధారణంగా ప్రతి ఒక్క హిందువు ఎలాంటి కార్యం తలపెట్టినా ఎలాంటి విఘ్నాలు తలెత్తకుండా ఉండేందుకు ఆదిదేవుడుగా భావించే వినాయకుడికి పూజ చేస్తారు. అన్ని దేవుళ్ల కంటే వినాయకుడికి పూజ చేస్తారు. భాద్రపద చవితి నాడు గణపతి పుట్టినందుకు ఆ రోజే వినాయక చవితిగా ప్రసిద్ధి. ఈ రోజు నుంచి నవరాత్రులు స్వామి వారిని పూజించి భక్తులు ఆశీస్సులు పొందుతుంటారు. పూజ ఎలా చేయాలంటే.. ముందుగా సూర్యుడు ఉదయించకముందే నిద్రలేచి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. తలంటు స్నానం చేసి ఉతికిన వస్త్రాలు ధరించాలి. ఈ పూజ కోసం ఉపయోగించే సామాగ్రి ఏంటో ఓసారి పరిసీలిస్తే, గణపతి మట్టి ప్రతిమ, పసుపు, కుంకుమ, గంధం, అక్షతలు, బియ్యం, రెండు దీపపు కుందులు, వత్తులు, అగరువత్తులు, వక్కలు, కర్పూరం, కొబ్బరికాయలు, కలశం, ఆచమన పాత్రలు, మూడు ఉద్ధరిణలు, ఆచమనానికి ఒక పళ్లెం, 21 రకాల పత్రి, నైవేద్యానికి పండ్లు, వివిధ రకాల పూలు, తమలపాకులు, యజ్ఞోపవీతం ..

ముందుగా పసుపుముద్దతో వినాయకుడిని చేయాలి. ఒక పీటమీద కొద్దిగా బియ్యం పరిచి, పూర్ణకుంభంలో కొత్త బియ్యం వేసి, వినాయకుడి విగ్రహం పెట్టి అలంకరించాలి. మామిడాకులు, వివిధ రకాల ఆకులు, లేత గడ్డి ఆకులు, పూలు, పండ్లతో పాలవెల్లి అలంకరించాలి. గొడుగు పెట్టాలి. నేతితో చేసిన 12 రకాల వంటకాలు. వీలు కాకపోతే శక్తి మేరకు రకరకాల పిండి వంటలు చేయవచ్చు. ఉండ్రాళ్లు, పాయసం గణపతికి ఇష్టమైన నైవేద్యం. ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార వంటి వాటిని వినియోగిస్తారు.

**విగ్రహాన్ని ప్రతిష్టించేవారు..**

వినాయక చవితి రోజున ఇంట్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాన్ని ప్రతిష్టించేవారంతా గణేశుని విగ్రహం తెచ్చే ముందు అది పరిపూర్ణంగా ఉందో లేదో చెక్ చేసుకోవాలి. ఎందుకంటే అప్పుడప్పుడు పొరపాటున మట్టి గణపతి విగ్రహాలు ముక్క పోవడం, విరిగిపోవడం వంటివి జరుగుతూ ఉంటాయి. అలా జరగకుండా జాగ్రత్త పడాలి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, వినాయకుని విగ్రహంలో మూషికం(ఎలుక), ఒక దంతం, అంకుశం, మోదక ప్రసాదం కచ్చితంగా ఉండాలి.

**తొండం ఎడమవైపే ఉండేలా..**

వినాయక చవితి పండుగ రోజున విగ్రహాన్ని ప్రతిష్టించే వారు గణపతి తొండం ఎడమవైపు ఉండేలా చూసుకోవాలి. మత విశ్వాసాల ప్రకారం విగ్రహం ఎడమ వైపున చంద్రుడు ఉంటాడు. కుడి వైపున తొండం ఉండే విగ్రహంలో సూర్యుడు ఉంటాడు. ఇంట్లో విగ్రహాన్ని ప్రతిష్టించే వారు కుంకుమ, తెలుపు రంగులో ఉండే విగ్రహాలను తీసుకోవాలి. అది కూడా కూర్చున్న విగ్రహాన్ని మాత్రమే తీసుకోవాలి. ఏదైనా ఆసనంలో కూర్చున్నా లేదా సింహాసనంపై కూర్చున్నా కూడా పర్వాలేదు. మట్టి గణపతినే పూజించాలి. కెమికల్స్ కలర్స్ తో తయారు చేసిన వినాయకుడిని ప్రతిష్టించరాదు.

పూజకు ముందు..

వినాయక పూజను ప్రారంభించడానికి ముందు జిల్లేడు ఆకులు, రేగు పండ్లు, రావి, దానిమ్మ, బిల్వ పత్రాలు, గరిక, మారేడు, జమ్మి, ఉమ్మెత్త, పత్రి, మామిడి, గన్నేరు, అరటి ఆకులు, వెలక్కాయ, మొక్కజొన్న కంకులు, అరటిపండ్లు, జాజి, గండలీ, బంతిపూలు, పారిజాతంతో పాటు మీ ప్రాంతంలో దొరికే రకరకాల పండ్లు, పూలతో నైవేద్యాలను సిద్ధం చేసుకోవాలి.

**ఇంటి లోపల చూస్తున్నట్టు..**

మత విశ్వాసాల ప్రకారం, వినాయక విగ్రహాన్ని ఈశాన్య ప్రాంతంలోనే ప్రతిష్టించేలా చూసుకోవాలి. విగ్రహం బయట చూసేలా ఉండకూడదు. ఇంటిలోపలే చూస్తూ ఉండేలా ప్రతిష్టించాలి. ఈ పవిత్రమైన రోజున మీకు వీలైనంత మేరకు పేదవారికి దానధర్మాలు చేయాలి. వినాయకుడికి ఇష్టమైన రోజు బుధవారం. నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం రోజున మీరు గోమాతను ఆరాధించడం వల్ల సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు పోటీ పరీక్షల్లో కచ్చితంగా విజయం దక్కుతుందని పండితులు చెబుతారు.

**అందంగా అలంకరించాలి..**

వినాయక చవితి రోజున ఇంటిని శుభ్రంగా కడిగి, ప్రధాన ద్వారం వద్ద మామిడి ఆకులను కట్టాలి. ఒక పీటకు పసుపు పూసి దానిపై కుంకుమ కలిపిన బియ్యం వేయాలి. వెదురు ముక్కలతో అందమైన పందిరిని ఏర్పాటు చేసి దానికి పండ్లు, వెలగకాయ, మొక్కజొన్న, పూలు కట్టి అలంకరించాలి. అనంతరం వినాయకుడిని ప్రతిష్టించాలి. ఆ తర్వాత గణపతి కోసం తయారు చేసిన గారెలు, పాయసం, ఉండ్రాళ్లు, కుడుములను విగ్రహం ముందు ఉంచాలి.

**పూజను ఎలా చేయాలి..**

ఓం శ్రీ మహాగణాధిపతయే నమ: అని చెప్పి, శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే.. శ్లోకం చదివి పూజను ప్రారంభించాలి. ముందుగా ఆచమనం.. ఓం కేశవాయ స్వాహాః, నారాయణాయ స్వాహాః, మాధవాయ స్వాహాః (అని మూడుసార్లు చేతిలో నీళ్లు పోసుకొని తాగాలి. తర్వాత గణపతికి నమస్కరించి దైవ ప్రార్థన చేయాలి. ఇందులో భాగంగా.. భూతోచ్చాటన, ప్రాణాయామం, సంకల్పం చెప్పుకోవాలి. ఆ తర్వాత షోడశోపచార పూజ చేయాలి. అనంతరం పుష్పాలతో పూజిస్తూ అథాంగ పూజ నిర్వహించాలి. 21 రకాల పత్రాలతో ఏకవింశతి పత్ర పూజ చేయాలి. ఆ తర్వాత శ్రీ వినాయక అష్టోత్తర శతనామావళి జపించాలి. అథ దూర్వాయుగ్మ పూజ చేస్తూ నమస్కారం చేయాలి. పూజ పూర్తయ్యాక గణపతి వ్రత కథను వినాలి లేదా చెప్పుకోవాలి. వినాయక చవితి పద్యాలు చదవాలి. అనంతరం మంగళహారతి పట్టుకొని దీపాన్ని గణపతికి చూపిస్తూ మంగళాచరణాలు ఆలపించాలి. చివరగా గణపతి ఎదుట వీలైనన్ని గుంజీలు తీసి, సాష్టాంగ నమస్కారం చేయాలి

**ఈ పనులు చేయొద్దు..**

ఇంట్లో వినాయకుడిని ప్రతిష్టించే వారు పొరపాటున కూడా నాట్యం చేస్తున్న విగ్రహాన్ని ప్రతిష్టించరాదు. అంతేకాదు ఇలాంటి విగ్రహాలను ఎవ్వరికీ బహుమతిగా ఇవ్వకూడదట. ఒకవేళ ఇలా చేస్తే మీ కుటుంబంలో నిత్యం వాదులాట, ఘర్షణలు పెరిగే అవకాశం ఉంటుందట. మీ ఇంట్లోనే విగ్రహాన్ని నేరుగా నిమజ్జనం చేయకండి. మీ ఇంటి సమీపంలో పెద్ద విగ్రహాల మండపాల వద్దకు వెళ్లి ఇవ్వాలి.

## రూ. 50 లక్షలు ఎత్తుకెళ్లి ఐఫోన్లు కొన్న దొంగలు..ఐదుగురు అరెస్ట్



హైదరాబాద్ గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారిదోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నగదుతో పాటు..చోరీకి వినియోగించిన బైక్ స్వాధీనం చేసుకున్నారు. చోరీకి పాల్పడిన ప్రధాన నిందితుడు శ్రవణ్..గతంలో జ్యువెలరీ షాపులో పనిచేసినట్లు చెప్పారు టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర.చోరీ చేసిన డబ్బుతో ఐఫోన్లు కొన్నట్లు నిర్ధారించారు.

గుడిమల్కాపూర్ పీఎస్ పరిధిలో వారం రోజుల క్రితం దోపిడీ జరిగిందని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపారు. తిబర్మల్ జ్యువెలర్స్ మేనేజర్ శ్రీకాంత్ నుంచి రూ. 50 లక్షల నగదు ఉన్న బ్యాగును చోరీ చేశారు దుండగులు. రేతి బౌలి ఎక్స్ రోడ్‌లోని పిల్లర్ నంబర్ 28 సమీపంలో రాత్రి 11:30 సమయంలో చోరీ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఐదుగురు దొంగలని అరెస్ట్ చేశాం. హరి ప్రీత్ సింగ్, మంప్రీత్ సింగ్, గుర్జీత్ సింగ్, అబ్బు, శ్రవణ్ ఐదుగురు కలిసి చోరీ చేశారు. ఈరోజు చోరీ చేసిన ఐదుగురు దొంగల్ని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 43 లక్షల 80 వేల నగదు రికవరీ చేశాం. చోరీ చేసిన డబ్బులతో

ఐఫోన్లు కొనుగోలు చేశారు. చోరీకి ప్లాన్ వేసిన శ్రవణ్ గతంలో అదే జువెలరీ షాప్ లో పనిచేసి మానేశాడు. రోజు జువెలరీ షాప్ మూసివేసిన తర్వాత నగదుతో శ్రీకాంత్ ఏ రూట్ లో వెళ్తాడని సమాచారాన్ని నిందితులకు సమాచారం అందించాడు శ్రవణ్.ఈ రోజు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తున్నామని తెలిపారు పోలీసులు.

## అత్యధిక ట్యాక్స్ చెల్లిస్తున్న స్టార్ హీరోలు వీరే...

ఇండియాలో అత్యధిక ట్యాక్స్ చెల్లిస్తున్న సెలబ్రిటీల లిస్టులో బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. ఆ తర్వాతి స్థానంలో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ రెండో స్థానంలో నిలిచాడు. 2024 ఫైనాన్షియల్ ఇయర్ కు గాను షారుఖ్ అత్యధికంగా 92కోట్ల రూపాయల ట్యాక్స్ చెల్లించగా... విజయ్ 80కోట్ల రూపాయల ట్యాక్స్ చెల్లించి రెండో స్థానంలో నిలిచాడు. సల్మాన్ ఖాన్, అమితాబ్ బచ్చన్, విరాట్ కోహ్లీ వంటి సెలబ్రిటీలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.షారుఖ్ పఠాన్, జవాన్, డుంకి వంటి వరుస సినిమాలు చేసి తన సత్తా చాటాడు. విజయ్ గత ఏడాది లియో సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకొని ప్రస్తుతం గోట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అనౌన్స్ చేసిన నాటి నుండి మంచి అంచనాలు క్రియేట్ అయిన ఈ సినిమా గురువారం ( సెప్టెంబర్ 5, 2024 ) రిలీజయ్యి హిట్ టాక్ సొంతం చేసుకుంది.

## గణేశ్ నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బంది రావొద్దు: మేయర్ గద్వాల విజయలక్ష్మి1

సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించిన మేయర్ గద్వాల విజయ లక్ష్మి. గణేశ్ నిమ్మజనంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ ఆదేశించారు. సెప్టెంబర్ 5న అధికారులతో కలిసి సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ దగ్గర గణేశ మహా నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. గణేశశ్ నవరాత్రి ఉత్సవాలు, మహానిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రతి బేబీ పాండ్, చెరువును సందర్శించడం జరుగుతుందని, ప్రజల సూచనలు కూడా తెలుసుకుని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు మేయర్.. సీఎం రేవంత్ రెడ్డి.. అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ లు చెరువు గురించి మేయర్ కు పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ఓరి దేవుడా : బంగాళాఖాతంలో ఒకటి కాదు రెండు : అల్పపీడనంతోపాటు ఉపరితల ఆవర్తనం



వర్షాలు.. వర్షాలు.. వర్షాలు.. 15 రోజులుగా తెలంగాణ రాష్ట్రాన్ని వణికిస్తున్నాయి. ఎండ చూసి ఎన్నాళ్లు అయ్యింది అన్న ఫీలింగ్ లోకి వచ్చేశారు జనం.. ఇలాంటి సమయంలో మరో పిడుగులాంటి వార్త.. బంగాళాఖాతంలో ఒకటి కాదు.. రెండు పడ్డాయి. ఒకటి అప్పపీడనం.. మరొకటి ఉపరితల ఆవర్తనం.. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో.. రాబోయే మూడు రోజులు అంటే.. 2024, సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏపీ, దక్షిణ ఒడిశా తీరం దగ్గర.. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇదే సమయంలో సముద్ర మట్టం నుంచి 8 కిలోమీటర్ల ఎత్తున నైరుతి దిశలో.. ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నది. ఇప్పటి వరకు అల్పపీడనం మాత్రమే అనుకుంటే.. ఇప్పుడు ఉపరితల ఆవర్తనం కూడా ఏర్పడటంతో.. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడనున్నట్లు హెచ్చరించింది వాతావరణ శాఖ. టి ప్రభావంతో.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. సెప్టెంబర్ 6వ తేదీ కొన్ని చోట్ల.. అక్కడక్కడ భారీ వర్షాలు నమోదు కానున్నాయి. 7వ తేదీ, 8వ తేదీ మాత్రం మోస్తరు వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఇదే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని సూచించింది.

రెడ్ అలర్ట్, ఆరెంజ్ అలర్ట్, ఎల్లో అలర్ట్ అయితే ఏమీ లేవు. భారీ వర్షాలు పడకపోయినా.. మోస్తరు వర్షాలు అయితే పడతాయని.. కుండపోత వర్షాలు పడే అవకాశం లేదని స్పష్టం చేసింది వాతావరణ శాఖ.

## ప్రేక్షకుల మధ్య ఉన్న చదువు చెప్పిన టీచర్‌ను గుర్తుపట్టి... వెళ్లి కాళ్లు మొక్కిన రాజస్థాన్ సీఎం

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జైపూర్‌లో సన్మాన కార్యక్రమం**

**ప్రేక్షకుల మధ్య ఉన్న తన టీచర్‌ను గుర్తించిన సీఎం భజన్ లాల్ శర్మ**

**స్టేజ్ దిగి వెళ్లి గురువు కాళ్లకు నమస్కరించిన ముఖ్యమంత్రి**



నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జైపూర్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తన గురువు శంకర్ లాల్ శర్మ కాళ్లను తాకి భావోద్వేగానికి గురయ్యారు. జైపూర్‌లో సన్మాన కార్యక్రమం జరుగుతుండగా ప్రేక్షకుల మధ్య కూర్చున్న తన గురువును ముఖ్యమంత్రి గుర్తించారు. ఆయన స్వయంగా స్టేజ్ నుంచి కిందకు దిగి వచ్చి తన గురువు పాదాలను తాకారు. ఆ తర్వాత ఆయనను స్టేజ్ పైకి తీసుకు వెళ్లారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... మట్టిని పిసికి అందమైన విగ్రహాన్ని తయారు చేసే కుమ్మరుల వంటివారే ఉపాధ్యాయులు అన్నారు. వారి అంకితభావాన్ని కొలువలేమన్నారు. విద్యార్థుల విజయానికి అహర్నిశలు కృషి చేస్తారని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా సీఎం తన చిన్ననాటి అనుభవాలను పంచుకున్నారు. ఆ రోజుల్లో పాఠశాలలో పిల్లవాడిని చేర్పించిన రోజును ఎంతో శుభదినంగా భావించేవారని, స్కూల్లో చేర్పించాక బెల్లం పంచేవారని గుర్తు చేసుకున్నారు. తాను స్కూల్‌కు వెళ్లిన సమయంలో శంకర్ లాల్ ఒక్కరే ఉపాధ్యాయుడుగా ఉన్నారని, తనకు ఐదో తరగతి వరకు చదువు చెప్పాడన్నారు.

# టాప్ 10 నుండి ఔట్.. భారీగా పడిపోయిన బాబర్ ర్యాంక్



బంగ్లాదేశ్ తో జరిగిన టెస్ట్ సిరీస్ లో పేలవ ప్రదర్శనతో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ టెస్ట్ ర్యాంకింగ్ దిగజారింది. అతను మూడో స్థానం నుంచి ఏకంగా 9 స్థానాలు దిగజారి 12 వ స్థానంలో నిలిచాడు. టెస్టుల్లో దారుణమైన బ్యాటింగ్ తో జట్టుకు భారంగా మారుతున్నాడు. సొంతగడ్డపై ఫామ్ లో వస్తాడనుకుంటే పసికూన బంగ్లాదేశ్ పై ఆడలేక చతికిల చతికిల పడ్డాడు.

బంగ్లాదేశ్ తో సొంతగడ్డపై జరిగిన రెండు టెస్టు మ్యాచ్ ల సిరీస్ లో బాబర్ ఫ్లాప్ షో చేశాడు.తొలి టెస్ట్ మొదటి ఇన్నింగ్స్ లో డకౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్ లో 22 పరుగులు మాత్రమే చేశాడు. రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్ లో 31 పరుగులు చేసిన బాబర్.. తాజాగా రెండో ఇన్నింగ్స్ లో 11 పరుగులకే పరిమితమయ్యాడు. ఈ సిరీస్ లో అద్భుతంగా ఆడిన పాక్ వికెట్ కీపర్ బ్యాటర్ మహమ్మద్ రిజవాన్ టాప్ 10లో చోటు సంపాదించాడు.

ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ 922 రేటింగ్ పాయింట్లతో టెస్టుల్లో నెంబర్ వన్ స్థానంలోనే కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ రెండో స్థానంలో నిలిచాడు. టీమిండియా తరపున ముగ్గురు ఆటగాళ్లు టాప్ 10 లో చోటు దక్కించుకున్నారు. రోహిత్ శర్మ, యశస్వి జైశ్వాల్, విరాట్ కోహ్లీ వరుసగా 6,7,8 స్థానాల్లో నిలిచారు.బౌలింగ్ విషయానికి వస్తే టీమిండియా వెటరన్ స్పిన్నర్ అశ్విన్ (870) తన అగ్ర స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. బుమ్రా (847) మూడో స్థానంలో.. జడేజా(788) ఏడో స్థానంలో ఉన్నారు. టీమ్స్ లో ఆస్ట్రేలియా (124) అగ్ర స్థానంలో.. ఇండియా(120) రెండో స్థానంలో ఉన్నాయి.

# పంత్‌పై ఫోకస్..నేటి నుంచి దులీప్ ట్రోఫీ



బెంగళూరు : ఓవైపు వికెట్ కీపర్ రిషబ్ పంత్ టెస్ట్‌ల్లోకి రీ ఎంట్రీ.. మరోవైపు స్టార్ ప్లేయర్లకు ప్రత్యామ్నాయాలను సిద్ధం చేయడం.. ఈ రెండు అంశాల నేపథ్యంలో గురువారం నుంచి దులీప్ ట్రోఫీ పోటీలు జరగనున్నాయి. తొలి రౌండ్‌లో టీమ్%-%ఎ, బి (బెంగళూరు).. టీమ్%-%సి, డి (అనంతపూర్) మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. 2022 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌పై పంత్ చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత కారు ప్రమాదంలో గాయపడి కోలుకున్నా కేవలం షార్ట్ ఫార్మాట్‌కే పరిమితమయ్యాడు. దీంతో టీమిండియా టెస్ట్ సీజన్ మొదలుకానున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా అతన్ని రెడ్‌బాల్ క్రికెట్‌కు అనుకూలంగా మార్చాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. అభిమన్యు ఈశ్వరన్ నేతృత్వంలోని టీమ్%-%బి తరఫున పంత్ బరిలోకి దిగనున్నాడు. ఇప్పటి వరకు షార్ట్ ఫార్మాట్‌లో ఆకట్టుకున్న పంత్ ఈ నాలుగు రోజుల మ్యాచ్‌లో కీపింగ్‌తో పాటు బ్యాటింగ్ సవాలును ఎలా అధిగమిస్తాడో చూడాలి. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, బుమ్రా, సిరాజ్, షమీలాంటి స్టార్ ప్లేయర్లకు విశ్రాంతి ఇవ్వాలంటే వాళ్ల స్థానాలను భర్తీ చేయబోయే కుర్రాళ్లకు ఈ టోర్నీనే కీలకం కానుంది. కాబట్టి శుభ్‌మన్ గిల్, రాహుల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్ మిడిలార్డర్ ప్లేస్‌ల కోసం పోటీలో ఉండగా, ముకేశ్ ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, అవేశ్ ఖాన్, ఖలీల్, విద్వత్ కావేరప్ప, విజయ్‌కుమార్, హర్షిత్ రాణా వంటి వాళ్లు బౌలర్ల రేస్‌లో నిలిచారు. స్పిన్నర్లలో అశ్విన్, జడేజా అందుబాటులో లేకపోయినా అక్షర్, కుల్దీప్, సుందర్, సాయి కిశోర్ వాళ్ల ప్లేస్‌లను భర్తీ చేసేందుకు రెడీగా ఉన్నారు. కాబట్టి టెస్ట్ సీజన్ కోసం టీమిండియాను రెడీ చేసేందుకు దులీప్ ట్రోఫీని కొలమానంగా తీసుకోవాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. కాగా, గాయాల కారణంగా సూర్యకుమార్, ఇషాన్ కిషన్, సర్జరీ నుంచి కోలుకుంటున్న ప్రసిద్ధ్ కృష్ణ తొలి రౌండ్ మ్యాచ్‌కు దూరమయ్యారు.

# సెమీస్‌లో ముచోవా, సబలెంక



న్యూయార్క్ : చెక్ రిపబ్లిక్ ప్లేయర్ కరోలినా ముచోవా.. యూఎస్ ఓపెన్‌లో సెమీస్‌లోకి ప్రవేశించింది. బుధవారం జరిగిన విమెన్స్ సింగిల్స్‌లో అన్‌సీడెడ్ ముచోవా 6%-1, 6-%4తో బీట్రిజ్ హడాడ్ మయ (బ్రెజిల్)పై గెలిచింది. మంగళవారం అర్ధరాత్రి జరిగిన క్వార్టర్‌ఫైనల్స్‌లో రెండోసీడ్ అరీనా సబలెంక (బెలారస్) 6%-1, 6-%2తో క్విన్‌వెన్ జెంగ్ (చైనా)పై, ఎమ్మా నవారో (అమెరికా) 6%-2, 7-%5తో పౌలా బడోసా (స్పెయిన్)పై గెలిచి సెమీస్‌లోకి ప్రవేశించారు. మెన్స్ క్వార్టర్స్‌లో టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా) 7%-6 (7/2), 3-6, 6-4, 7-%6 (7/3)తో నాలుగోసీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)పై, ఫ్రాన్సిస్ తియాఫో (అమెరికా) 6%-3, 6-7 (5/7), 6-3, 4-%1తో గ్రిగర్ దిమిత్రోవ్ (బల్గేరియా)పై నెగ్గారు. మిక్స్‌డ్ డబుల్స్ సెమీస్‌లో రోహన్ బోపన్న (ఇండియా)%-%అల్డిలా సూట్జియాది (ఇండోనేసియా) 3%-6, 4-%6తో టౌన్సెండ్%-%యంగ్ (అమెరికా) చేతిలో ఓడిపోయారు.



ప్రగ్యా ఏంజెల్ కంటే తక్కువ కాదు

# బెడ్ పై జాన్వీ అలా.. అదిరిపోయేలా..

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్.. త్వరలో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం అందరికీ తెలిసిందే. స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర మూవీలో నటిస్తోంది అమ్మడు. పక్కా పల్లెటూరి అమ్మాయి తంగం పాత్రలో సందడి చేయనుంది. ఇప్పటి మూవీ నుంచి రిలీజ్ అయిన ఆమె పోస్టర్స్, చిందేసిన సాంగ్స్ బాగా ఆకట్టుకున్నాయి. తారక్, జాన్వీ జోడీకి అప్పుడే మంచి మార్కులు పడిపోయాయి. చుట్టమల్లే సాంగ్ అయితే యూట్యూబ్ లో సంచలనాలు సృష్టిస్తోంది. ఆరోపణలు ఎదుర్కొన్న వారంతా గెటౌట్! భారీ వ్యూస్ తో దూసుకుపోతోంది. దీంతో జాన్వీ అందచందాలను తెగ పొగడేస్తున్నారు సినీ ప్రియులు. ఇంకా దేవర మూవీ సెట్స్ పై ఉండగానే.. మరో స్టార్ హీరో రామ్ చరణ్ మూవీలో జాన్వీ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే.

ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు, చరణ్ కాంబోలో రానున్న మూవీలో హీరోయిన్ గా నటించనుంది. ఇప్పటికే హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలు జరగ్గా.. త్వరలోనే షూటింగ్ స్టార్ట్ కానుంది. ఫస్ట్ షెడ్యూల్ లో జాన్వీ కూడా పాల్గొనుందని టాక్ నడుస్తోంది. %ూశ్రీంశీ =ఝుం% - కుమారుడు వచ్చిన ఆనందంలో స్టార్ ప్లేయర్! దివంగత నటి శ్రీదేవి కుమార్తెగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన జాన్వీ కపూర్.. విభిన్న పాత్రలు పోషిస్తూ సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. డెబ్యూ ధడక్ మూవీతో మంచి సక్సెస్ అందుకున్న బ్యూటీ.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటోంది. ఆమె నటించిన ఎక్కువ సినిమాలు ఓటీటీల్లోనే రిలీజ్ అయ్యాయి. టాలెంట్ తో పాటు అందచందాలతో అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. ఇండస్ట్రీలో చెరగని ముద్ర వేసుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది జాన్వీ కపూర్. %ూశ్రీంశీ =ఝుం% - బాలీవుడ్ చిత్రాల్లో హిందూ వ్యతిరేకతకు కారణం? అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది అమ్మడు. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేస్తూ సందడి చేస్తుంటోంది. అటు చీరల్లో.. ఇటు మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో అందాలు ఆరబోస్తుంటోంది. తన లుక్స్ తో కుర్రకారును కవ్విస్తుంటోంది. నెట్టింట హీటు పుట్టించడంలో తనే రూటే సపరేట్ అన్నట్లు మెప్పిస్తుంటోంది. గ్లామర్ డోస్ పెంచేసి తగ్గేదేలే అన్నట్లు అలరిస్తుంటోంది. రీసెంట్ గా జాన్వీకి చెందిన ఓ పిక్.. నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. %ూశ్రీంశీ =ఝుం% - 'సరిపోదా శనివారం' కంటే 'అంటే..' ఎక్కువ ఇష్టం

అందులో జాన్వీ ఓ రేంజ్ లో ఉంది. బ్లాక్ కలర్ షైనింగ్ డ్రెస్ వేసుకున్న అమ్మడు.. బెడ్ పై అదిరిపోయే పోజు ఇచ్చింది. హెయిర్ లీవ్ చేసి తన లుక్స్ తో ఫ్లాట్ చేసేసింది. తన వయ్యారంతో మైండ్ బ్లాక్ చేసేసింది. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట వైరల్ గా మారగా.. నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. పిక్ అదుర్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. జాన్వీ.. అందానికి పర్యాయపదమంటూ కొనియాడుతున్నారు. గ్లామరస్ క్వీన్ అంటూ ఆకాశానికెత్తేస్తున్నారు.





రష్మీ గౌతమ్ ఎరుపు రంగులో అద్భుతంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com